# వోస్లీవనారూపీ

## యల్యా నారాయణ రావు

"నమస్కారమండీ సుమమాలినీగారు!"

"అయ్యో నమస్కారం. రండి— ఇందాక టీవీ స్టేషన్‌నుంచి ఫోన్ చేసింది మీరేగా?"

"అవునండి. నా పేరు సంజీవి. ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌ని. ఈయన శేఖరం నా అసిస్టెంట్" వినయంగా అన్నారు సంజీవి.

"అయ్యో! ఎంతోమంది వుండగా నన్ను ఎన్నుకున్నారెందుకండీ?"

"భలేవారే! ప్రస్తుతం ఆంధ్రాలో ప్రఖ్యాత రచయిత్రి మీరేకదా! మీ ఇంటర్‌వ్యూని ఎప్పుడు ప్రసారం చేస్తారని రోజూ అసంఖ్యాకంగా ఉత్తరాలు వస్తున్నాయి మా కేంద్రానికి. ప్రముఖుల్ని ఇంటర్‌వ్యూ చేయడంలో మా కేంద్రం ప్రఖ్యాతి వహించింది"

"ఆ ప్రముఖుల్లో మళ్ళీ మహాప్రముఖులు మీరే కదా!" అన్నాడు శేఖరం మొదటిసారిగా.

మహారచయిత్రి ఇబ్బందిగా నవ్వి "అవునటండీ! మొన్న అదేదో పత్రికలవాళ్ళు... ఆంధ్రకిరీటం కాబోలు, ఏదో సర్వే జరిపితే నాకే ఎక్కువ జనాదరణ వున్నట్టు తేలిందట. ఆ ఎడిటర్ ఫోన్‌చేసి చెప్పారులెండి అయినా నేను పబ్లిసిటీని పెద్దగా పట్టించుకోను"

"అది గొప్పవాళ్ళ లక్షణంలెండి"

"కానీ రైటర్స్‌ని, ఆర్టిస్టుల్ని, పబ్లిక్ ప్రాపర్టీస్ అంటారు కదా! అందుకే మీ మీద ఒక క్రాష్ ఇంటర్‌వ్యూ లాంటిది జరిపి ఈ రోజు సాయంత్రం వార్తలయ్యాక ప్రసారం చేద్దామని అనుకుంటున్నాం" దీనివల్ల మీకు మంచి పేరువస్తుంది. మీరు తప్పకుండా ఒప్పుకోవాలి".

"అయ్యో! మీరంతగా చెబుతోంటే కాదంటానా? నా కోసం ప్రాణాల్ని సైతం ధారబోసే నా ప్రియ అభిమానుల కోసం నా సర్వస్వాన్నీ త్యాగం చేస్తాను" అన్నది రచయిత్రి అర్ధంలేని ఆవేశంతో.

దీనికి ఎలా రెస్పాండ్ కావాలో అర్థంకాక సంజీవి, శేఖరం ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

'రైటర్స్ ఆర్ ఎమోషనల్స్' అంటారు నిజమే అన్నాడు సంజీవి జనాంతికంగా.

"ఓ... సారీ! ఏమిటోనండి అభిమానుల పేరెత్తేసరికి నాకు అదోలా అయిపోతుంది. నాకింత కీర్తి ప్రతిష్ఠలు సంపాదించి పెట్టిన అభిమానుల కోసం నా జీవితాన్ని అర్పించేయాలని వుంటుంది" మళ్ళీ కంట్రోల్ తప్పింది.

"ఓహో! మీ వారు ఊళ్ళో లేనట్టుంది" అడిగాడు శేఖరం.

"ఆయనకెప్పుడూ ఆఫీసు పనే! అసలు ఇలాంటి కథలు అవీ ట్రాష్ అంటారు. అదో టైపులేండి"

"పోనీ లెండి మన ఇంటర్‌వ్యూని మూడు లొకేషన్స్‌లో షూట్ చేద్దామని అనుకుంటున్నాం. టాంక్‌బండ్, బిర్లా మందిర్, పబ్లిక్ గార్డెన్స్... మీ కిష్టమేనా?" అడిగాడు సంజీవి.

తలూపింది రచయిత్రి ఫొటోజనిక్‌గా చూస్తూ.

**శేఖరం జేబులోంచి నల్లటి గుడ్డతీసి రచయిత్రి కళ్ళకు కట్టేశాడు. రచయిత్రి గుంజుకుంటూంటే చేతుల్ని వెనక్కి విరిచి కట్టేశాడు. 'అంధకార బంధురం' అనే నవల తర్వాత రాసుకో అని సలహా ఇచ్చాడు శేఖరం.**

"నన్నయ్యభట్టు విగ్రహం దగ్గరనుండి మొదలుపెట్టి మొల్ల దగ్గర ఆపుదాం. అప్పటికి ఇంటర్‌వ్యూ కొంత పూర్తవుతుంది" చెప్పాడు శేఖరం.

'ఆ...' అంటూ ముఖం విరిచింది సుమమాలిని. ఆ విగ్రహాల దగ్గరెందుకండీ... పైగా వాళ్ళందరూ పద్యాల్తో నవల్సు రాసారట. అవన్నీ ఓల్డ్ ఫ్యాషన్. నాకు గిట్టదు. నా స్టయిల్ మీకు తెలుసుకదా! అన్నది రచయిత్రి.

"మరి ఎక్కడ మొదలెడదామంటారు?"

"శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం అయితే బెటరేమో?" సజెషన్ ఇచ్చింది రచయిత్రి!

"కరెక్టండీ! నాకు తట్టలేదు సుమా. ఆయన రాజులకు రారాజు. మీరు రచయిత్రుల్లో రా రచయిత్రి" అన్నాడు శేఖరం.

"యూ ఫూల్!" సారీ అండీ... మావాడు తెలుగులో కాస్త వీక్! మీరు చెప్పినట్టే చేద్దాం! పదండి" అన్నాడు సంజీవి.

"బిర్లా మందిరంలో నేను వేంకటేశ్వర్వస్వామికి దణ్ణం పెడుతుండగా ఇంటర్‌వ్యూ చేయండి" మరో సలహాఇచ్చింది.

"దణ్ణం పెడుతుంటే ఇంటర్‌వ్యూ ఎలా సాధ్యం" శేఖరాన్ని ఆపి అలాగే కానీయండి... ఆ వెళదామా? మళ్ళీ లేటయితే లైట్ ప్రాబ్లమ్ అన్నాడు సంజీవి లేచి నిలబడి—

"మరి నా మేకప్" సందేహంగా అడిగింది.

'డోన్ట్ బాదర్! అవన్నీ మా డిపార్ట్‌మెంట్ చూసుకుంటుంది. ఈ పాటికే మా వాళ్ళందరూ కెమెరాతో టాంక్‌బండ్‌కి చేరుకుని ఉంటారు" అన్నాడు వాచీ చూసుకుంటూ సంజీవి.

'వన్ మినిట్' అంటూ లోపలికి వెళ్ళింది రచయిత్రి. పావుగంటలో ముప్పయి ఐదేళ్ళ వయస్సుని ఇరవై ఐదేళ్ళకు కుదించే ప్రయత్నం చేసి 'రెడీ' అంది మెటల్ షిఫాన్ చీరలో మెరిసిపోతూ...

"మీరు గ్లామరస్ రైటర్ అండీ" అన్నాడు మెచ్చుకోలుగా శేఖరం!

పదహారేళ్ళ పాపలా సిగ్గుపడి 'థాంక్యూ' అంది కారెక్కుతూ రచయిత్రి. సంజీవి కారుని పోనిచ్చాడు.

కారు అద్దంలో హెయిర్ స్టయిల్‌ను సరిచేసకుంటూ 'సంజీవిగారు! పబ్లిక్ గార్డెన్‌లో ఫ్లవర్స్ మధ్య నేను కూర్చుని రాస్తున్నట్టు షూట్ చెయ్యండి. ఫ్లవర్‌మీదనుండి పెన్, పెన్‌మీదనుండి ఫ్లవర్ ఇలా మార్చి మార్చి సింబాలిక్‌గా తీస్తే నా కలం కమనీయ కుసుమంలాంటిదని అభిమానులు అర్థం చేసుకుంటారు" మరో సలహా పారేసింది రచయిత్రి.

"అంటే ఇంతవరకూ వాళ్ళకర్థం కాలేదనా మీ అభిప్రాయం" అడిగాడు శేఖరం.

"అర్థం అయింది కాబట్టి వాళ్ళు నన్నిలా ఆదరిస్తున్నారు".

సంజీవి మాట్లాడకుండా కారుని పోనిస్తున్నాడు. ఓ అరగంట గడిచింది. హఠాత్తుగా రచయిత్రి కిటికీలోనుంచి చూస్తూ—

"టాంక్‌బండ్ రూట్ ఇది కాదనుకుంటాను" అన్నది.

"నేను అదే అనుకుంటున్నాను" అన్నాడు సంజీవి.

"మరి ఇటెక్కడికి?"

"వల్లకాట్లోకి?"

"ఆ..." తెల్లబోయింది రచయిత్రి. "ఏమిటి మీరంటున్నది?" సంజీవి, శేఖరం బిగ్గరగా నవ్వుకున్నారు.

"మాట్లాడరేం?" కీచుగా అడిగింది రచయిత్రి.

"ఇదిగో చూడు! దీన్ని కత్తి అంటారు. నీ కమనీయ కలంలా పిచ్చి పిచ్చి రాతలురాయదు. పచ్చి నెత్తురు తాగుతుంది. కాబట్టి నోరుమూసుకుని పడివుండు అంతా తెలుస్తుంది" వికటంగా నవ్వి అన్నాడు శేఖరం.

"అంత మోటుగా మాట్లాడుతున్నారేంటి? అర్థం అయేలా చెప్పండి" ఏడుస్తున్నట్టు అడిగింది.

"ఈ మాత్రం తెలియని దానివి రచయిత్రివి ఎలా అయ్యావు. నువ్వు ఇప్పుడు మా బందీవి. మేమున్న




చోటికి తీసుకువెళ్తున్నాం! ఏ భాషలో చెప్పాలంటే రహస్య స్థావరంలోకి. అర్థమైందా?''

''ఎ.. ఎందుకు... ఏన్నేం చేస్తారు?'' వణుకుతూ అడిగింది.

''చెప్పుకో చూద్దాం'' అన్నాడు సంజీవి.

''నేను మీకేం అపకారం చేశాను. చెప్పండి... ఏన్నేం చేస్తారు?''

''కాసేపుండు తెలుస్తుంది.''

''ఇప్పుడే చెప్పాలి. దయచేసి చెప్పండి. ఏన్నేం చేస్తారు?''

''అంటే ఇంకా ఏమీ చెయ్యలేదనా నీ గొడవ'' విసుగ్గా అడిగాడు సంజీవి.

''ఇదిగో కథలురాసే కమనీయ కుసుమమా? నిన్ను కిడ్నాప్ చేస్తాం'' అన్నాడు శేఖరం.

''చేస్తాం ఏమిటి? చేసేసాం'' సరిదిద్దాడు సంజీవి.

''అవును చేసేసాం! నిన్ను మా స్థావరంలో బంధించి మేము అడిగిన డబ్బు ఇస్తే నిన్ను విడిచి పెడతాం ప్రాణాలతో!''

''ఒక్క ప్రాణాలతోనేనా?'' తేరుకుంటూ అడిగింది.

''ఛ... అన్నీ వెధవ సందేహాలు. మానాలతోకూడా!'' అన్నాడు శేఖరం.

వెధవ బహువచనం అని తిట్టుకున్నాడు సంజీవి.

శేఖరం జేబులోంచి నల్లటి గుడ్డతీసి రచయిత్రి కళ్ళకు కట్టేశాడు. రచయిత్రి గుంజుకుంటూంటే చేతుల్ని వెనక్కి విరిచి కట్టేశాడు. ''అంధకార బంధురం'' అనే నవల తర్వాత రాసుకో అని సలహా ఇచ్చాడు శేఖరం.

కారు రకరకాల రోడ్డులు దాటి ఓ ఇంటిముందు ఆగింది. ఆ దరిదాపుల మరో ఇల్లంటూ లేదు. కారు ఆగగానే మరో ఇద్దరు పరుగెత్తుకొచ్చారు. రచయిత్రి కట్లు, కళ్ళకి గంతలు విప్పేశాడు శేఖరం!

''ఇంటర్‌వ్యూ ఎలావుంది రచయిత్రిగారు!'' అడిగాడు ఒకడు.

''మీకు నిష్కృతి లేదు?'' అన్నది రచయిత్రి కోపంగా.

''అంటే ఏమిటి గురూ?'' అడిగాడు ఒకడు.

''అబలమీద అత్యాచారం చెయ్యడానికి సిగ్గులేదు?'' పైట భుజం చుట్టూ బిగించుకుని అడిగింది.

''ఇదేం భాష గురు!''

''ఇలాటి పిచ్చి కూతలు చాలా కూస్తుంది. తప్పదు భరించాలి. తీసుకెళ్ళి ఈ కమనీయ కుసుమాన్ని గదిలో బంధించండి'' అన్నాడు సంజీవి.

''పద పద'' అంటూ అరిచాడు శేఖరం.

''నా అభిమానులకు ఈ సంగతి తెలిస్తే అపర

అర్జునులై విజృంభించి మిమ్మల్ని సమూలంగా నాశనం చేస్తారు. జాగ్రత్త!'' అంది అటూ ఇటూ అభిమానుల్ని వెతుక్కుంటూ.

''కోడిలా అటూ ఇటూ చూడకు. నీ నవల్లో నాయకుడులా ఎవడో చెట్టు తొర్రనుండో పుట్ట సందునుండో వచ్చి నిన్ను కాపాడలేదు. పద... పదహె!''

''నన్ను అపార్థం చేసుకుంటున్నారు. మా ఆయన దగ్గర అంత డబ్బు లేదు. దయచేసి వదిలెయ్యండి... ప్లీజ్'' అంటూ భోరుమంది రచయిత్రి.

''డబ్బు ఎవరి దగ్గర్నుండి రాబట్టుకోవాలో మాకు తెలుసు. పద...'' అని ఓ గదిలో బంధించారు రచయిత్రిని. నలుగురు మిత్రులూ గట్టిగా నవ్వి, షేక్‌హాండ్ లిచ్చుకుని సక్సెస్ అని అరిచారు.

* * *

''లైఫ్‌లో థ్రిల్ లేదు గురూ!'' వాపోయాడు లక్షాధికారి ఏకైక పుత్రరత్నం సంజీవి.

''అమెరికన్స్‌లా మనం ఎందుకు అడ్వంచర్స్ చెయ్యలేకపోతున్నాం? మనకి ఏం తక్కువ?'' ఆవేశంగా అడిగాడు శేఖరం ఎం.ఏ.

''అమెరికన్ పౌరసత్వం కాబోలు'' నవ్వుతూ అన్నాడు వాసు కాబోయే మంత్రి కొడుకు.

నాలుగో మిత్రుడు కామేశం అప్పుడే నవల్ని పూర్తిచేసి భలేవుంది గురూ ఈ నవల. ఇందులో హీరోయిన్ ముందు ఓ కోటీశ్వరుడ్ని లవ్ చేస్తుంది. అది వాడికి చెప్పే ధైర్యంలేక వరుసగా లక్షాధికారిని, వేలాధికారిని, రకరకాల ప్రొఫెషన్ కోర్స్ చదివిన వాళ్ళని ప్రేమించేసి, చివరగా రైల్వే పోర్టర్‌ని ప్రేమించాలా? వద్దా! అన్న మీమాంసంలోపడి, ప్రేమకు తరతమ భేదం లేదన్న సత్యాన్ని గ్రహించి ఆఖరికి వాడ్ని ప్రేమించేసి వచ్చిపోతుంది. ప్రేమకు ఆది అంతం లేదు. అది జీవ స్రవంతి, ముందునుండి కొత్తవరకూ ప్రేమించేయడమే స్త్రీ పురుషుల కర్తవ్యం అన్న ఆఖరు వాక్యంతో రచయిత్రి నవల్ని ముగించింది అన్నాడు గుక్క తిప్పుకోకుండా!

రాసిన మహాతల్లి ఎవరు?

''ప్రఖ్యాత రచయిత్రి సుమమాలినీ దేవిగారు "తెలుగులో నెంబర్ వన్ రచయిత్రి.

''ఈవిడ అన్ని నవల్లో ఇంతేనా?''

''డిటో''

''అయితేనేం? జనం విరగబడి చదివేస్తున్నారు. నాలుగు వారపత్రికల్లో ఏకబిగిన నాలుగు సీరియల్స్ లాగించి పారేస్తోంది!

జనంలో బాగా పాపులర్‌వున్న రచయిత్రి అన్నమాట!

బాగా ఏమిటె? యమ... యమ ఫాలోయింగ్''

అయితే థ్రిల్ కోసం ఈవిడ్ని కిడ్నాప్ చేద్దాం. ఇప్పుడు ఫ్యాషన్ ఇదేకదా!'' అన్నాడు వాసు.

''ఏడిశావ్! ఆవిడ భర్త పైసా విదల్చడు. రాసుకోడానికి వైట్ పేపర్స్‌కి డబ్బులివ్వడట! నిరుత్సాహ పరిచాడు కామేశం!

''అక్కడేవుంది కిటుకు! మనం అసలు ఆయన్ని డబ్బు అడగం?''

''మరి ఎవరిస్తారు?'' మూకుమ్మడిగా అడిగారు.

చెబుతా! ఆయనెవరో మహానుభావుడు మాటిమాటికీ ఆరుకోట్ల ఆంధ్రులంటూ వుంటాడు కదా! ఆయన స్టాటిస్టిక్స్ ప్రకారం తీసుకున్నా అందులో అధమాతి అధమపక్షం ఓ కోటి మంది చదువుకున్న వాళ్ల ఉన్నారని అనుకుందాం! అందులో ముప్పయి లక్షలమంది ఆడవాళ్లున్నారనుకుందాం!

వాళ్లలో పత్రికలు చదవని వాళ్ళు ఓ ఇరవైలక్షలమంది అనుకుందాం! తప్పకుండా మిగతా పదిలక్షల్లో కనీసం ఐదులక్షలమంది ఆడవాళ్ళు అయినా తప్పకుండా పత్రికలు చదువుతారు. వీళ్ళు తప్పకుండా రచయిత్రి సుమమాలిని అంటే అభిమానం చూపిస్తారు! వీళ్ళని ఉద్దేశిస్తూ పత్రికలో మనం ఒక ప్రకటన ఇస్తాం!

''ఏమని'' ఆత్రుతగా అడిగాడు కామేశం.

''ఇలా మీ అభిమాన ఆరాధ్య రచయిత్రి మా అధీనంలో వుంది కాబట్టి ఆవిడ్ని తిరిగి ప్రాణాలతో చూడాలనుకుంటే ఒక్కొక్క అభిమాని ఒక్కొక్క రూపాయి పంపాలని, ఒకే ఒక్క రూపాయితో మీ రచయిత్రిని దక్కించుకోండని అంటాం.

ఇక అభిమానులు విజృంభించి డబ్బు పంపిస్తారు. సగంమంది మానేసినా మనకి కనీసం రెండు మూడు లక్షలైనా ముడతాయి. ఎలావుంది ప్లాన్'' అన్నాడు వాసు.

మిత్రుల ముఖంలో ఉత్సాహం ఉరకలు వేసింది.

''ఇదేదో బావుంది. బోల్డు కాలక్షేపం. థ్రిల్. లెటజ్ ఎంజాయ్! మా గెస్ట్ హవుస్ ఎలాగూ ఖాళీగానేవుంది. అక్కడ రచయిత్రిని బంధించవచ్చు'' అన్నాడు సంజీవి.

''మరి డబ్బు ఎలా కలెక్ట్ చేస్తాం'' శేఖరం అడిగాడు.

''అభిమానుల్ని తమతమ రూపాయల్ని ఆంధ్రకిరిటీ ఎడిటర్ గారికి పంపమని షరతు పెడతాం! తర్వాత ఆయన దగ్గర్నుండి ఎలా కలెక్ట్ చేసుకోవాలో మళ్ళీ ఆలోచిద్దాం!'' అన్నాడు వాసు.

''రచయిత్రి ట్రబుల్‌లోవుంటే తమ పత్రిక సీరియల్ ఆగిపోతుందేమోనన్న భయంతో ఎడిటర్ వెంటనే రియాక్ట్ అయి మన బెదిరింపులేఖని ప్రచురిస్తాడు'' అన్నాడు వాసు.

''సరే, రైటర్స్, ఆర్టిస్టు దగ్గరకెళ్ళాలంటే విలేఖరిగానో, టివి రిపోర్టర్‌గానో వెళ్ళాలి. వెంటనే పళ్ళికిలించి బుట్టలో పడిపోతారు'' అన్నాడు సంజీవి.

''ఈ హిస్టారికల్ ఇంటర్‌వ్యూ రేపే మొదలవుతుంది.'' సంబరపడిపోయాడు కామేశం! అందులో థ్రిల్‌ని



## డైట్

''ఏంకాంతం? కిలోపిండి ముద్దతో రెండు చపాతీలే చేశావ్.''

''డాక్టర్ రెండు చపాతీలకంటే నన్ను ఎక్కువ తినొద్దని చెప్పారు కదండీ...''

—సౌజన్య ప్రసాద్ (బెక్కలి)




## గుడ్‌లక్

చిరంజీవి 'ప్రతిబంధ్'తో—నాగార్జున 'శివ'తో హిందీ తెరపై తమ ప్రాముఖ్యత నిరూపించుకున్నారు. ఇప్పుడు క్రొత్తగా ఈ లిస్టులో కన్నడ హీరో విష్ణువర్ధన్ కూడా చేరబోతున్నాడు. అతని ప్రక్కన హీరోయిన్ ఛాన్స్ సంగీతా బిజ్‌లానీ కొట్టేసిందట.

''విష్ణువర్ధన్ పిక్చర్ హిట్ అయ్యి నన్ను పెద్ద తారల లిస్టులోకి చేరుస్తుంది'' అంటూ కలలు కంటోంది సంగీతా! సో! గుడ్ లక్ బోత్ ఆఫ్ దెమ్!

—సామర్ల





## ఫీలింగ్

నగ్నతారని ఇంటర్వ్యూ చేస్తూ—

"మీరు బట్టల్లేకుండా యాక్ట్ చేసేప్పుడు ఎలా ఫీలౌతారు?"

ఊ... బుల్లిపావలా—" అంటూ నవ్వి చెప్పింది.

—లక్కరాజు ప్రఫుల్లచంద్ర (ధర్మవరం)

ఊహించుకుంటూ.

* * *

"గుడ్ మార్నింగ్ సుమమాలినీ దేవి!" విష్ చేశాడు సంజీవి గదిలోకి ప్రవేశిస్తూ.

మంచంమీద దిగులుగా పడుకున్న రచయిత్రి ఉలిక్కిపడి లేచి పైట సర్దుకుంది.

"ఇదిగో పేపర్ చదువు" అందించాడు సంజీవి. నాలుగో పేజీలో ఓ మూల బాక్సుకట్టి వేశారా ప్రకటన్ని!

"ప్రఖ్యాత రచయిత్రి సుమమాలినీ దేవిగారి అభిమానులకు ఒక విజ్ఞప్తి! మీ ప్రియతమ రచయిత్రి ప్రస్తుతం మా అధీనంలో వుంది. ఆవిడ్ని ప్రాణాలతో తిరిగి చూడాలనివుంటే ప్రతీ అభిమానీ ఒక రూపాయిని ఆంధ్రకిరీటం ఎడిటర్‌గారికి పంపాలి. ఒకే ఒక్క రూపాయితో మీ అభిమాన రచయిత్రిని దక్కించుకోండి. 4 రోజుల టైమ్ ఇస్తున్నాం. త్వరపడండి. వసూలైన ధనాన్ని దేశ క్షేమానికి వినియోగిస్తామని మనవి".

దుర్మార్గులారా! అని మండిపడింది రచయిత్రి. ఊ ఇదా మీ ఎత్తు! నా అభిమానులు అంటే ఎవరనుకున్నారా! ఆరుకోట్ల ఆంధ్రులు! ఆ ఆరుకోట్ల రూపాయల్తో కులకాలని కలలుకంటున్నారా?"

"అబ్బ ఎంత ఆశో... అన్నాడు వాసు నవ్వుతూ.

"ఆరుకోట్లు వద్దు. ఒక్క లక్ష రూపాయలు అయినా చాలు" అన్నాడు కామేశం.

"నాకోసం నా అభిమానుల ప్రాణాల్ని ధారబోస్తారురా" అని అరిచింది రచయిత్రి. అలా అరుస్తూనేవుంది. మిత్రులుబయటి గది తలుపులు తాళంవేసి ఓ దస్తాడు తెల్లకాగితాలు కిటికీ నుండి లోపలికి విసిరేశారు.

* * *

"హలో ఎడిటర్ గారేనా?" సంజీవి టెన్షన్‌గా అడిగాడు.

"ఎస్ స్పీకింగ్"

సంజీవి వికటంగా నవ్వి" నేటితో నాలుగురోజుల గడువు తీరిపోయింది" అన్నాడు.

"అయితే ఏమిటి?" చిరాగ్గా అడిగాడు ఎడిటర్.

"ఏమిటేమిటి? డబ్బు... డబ్బు... ఎన్నిలక్షలు పోగయింది"

"లక్షలేమిటి? ఎవరు మీరు. పిచ్చిగాని ఎత్తిందా?"

"డామిట్! మేము సుమమాలిన్ని కిడ్నాప్ చేసినవాళ్ళం"

"ఓహ్ మీరా! ఏమిటి విషయం?" తాపీగా అడిగాడు ఎడిటర్.

"ఎంత డబ్బు వచ్చింది?" ఆతృతగా అడిగాడు సంజీవి.

"ఐదు పైసలుకూడా రాలేదు. అయినా కిడ్నాప్ చెయ్యటానికి ఇంకెవరూ దొరకలేదూ?"

"అదేమిటి! ఆవిడ ప్రఖ్యాత రచయిత్రి. ఆవిడ సీరియల్ లేకపోతే జనం ఏమైపోతారు?"

"ఏమయిపోతారు. మరో ప్రఖ్యాత రచయిత్రి సీరియల్ చదువుతారు. ఆవిడపోతే మరొకరు. అలా మరొకరి మరొకరి సీరియల్స్ చదువుతూనే వుంటారు."

అయితే ఒక్కరూపాయికూడా రాలేందటావ్!" నిరాశగా అడిగాడు.

"బేడ్‌లక్"

"పోనీ మీరైనా ఒక్క రూపాయి ఇవ్వొచ్చుగా!" ఆశపడ్డాడు సంజీవి.

"నేను ఆవిడ అభిమానిని కాదు" అన్నాడు ఎడిటర్ నవ్వుతూ.

"డామిట్ చంపేస్తాను." పిచ్చిగా అరిచాడు సంజీవి

"ఏమిటి ఫోన్లోనే! చూడు బాబు పోలీసులు ఈపాటికే రంగంలోకి దిగారు. త్వరగా బుద్ధి తెచ్చుకోండి" అని ఫోన్ పెట్టేశాడు ఎడిటర్.

నలుగురు మిత్రులు ఒకరి కేసి ఒకరు నిరాశగా చూసుకున్నారు. సంజీవి ఫోన్ ఎత్తి మరో నెంబర్ తిప్పాడు.

"అభిమానులు నా కోసం ప్రాణాల్ని ధారబోస్తారని అంది. ఇదేనా?" జనరల్‌గా అన్నాడు కామేశం.

"పూర్ క్రీచర్" జాలి పడ్డాడు వాసు.

* * *

"మళ్ళీ నన్ను ఎక్కడికి తీసుకు వెళుతున్నారు? చెప్పండి. మాట్లాడరేం..." అంటూ అరుస్తోంది రచయిత్రి సుమమాలినీ దేవి. నిశ్శబ్దంగా నలుగురు మిత్రులు రచయిత్రి కళ్ళకు గంతలుకట్టి కార్లో తీసుకువెళ్ళి టాంక్‌బండ్ సమీపానదించి గంతలువిప్పి వెళ్ళిపోయారు. రచయిత్రి తేరుకునేసరికి దూరానుండి భర్త పరుగెత్తుకుంటూవచ్చి భార్యను కౌగిలించుకున్నాడు.

"ఏమండీ! ఎంత డబ్బుదొరికిందా దుర్మార్గులకు?" ఆవేశంగా అడిగింది.

"పిచ్చి సుమా! మనకి ఏదో అయిందని జనానికేం పట్టింది. ఎవరి బ్రతుకులు వాళ్ళవి" జాలి పడుతూ అన్నాడు.

"అంటే."

"అంతే. ముందా భ్రమనుండి బయటపడు."


భర్త చెయ్యి ఆసరాగా పట్టుకుని నడుస్తూ అడిగింది సుమమాలినీదేవి.

"ఏమండీ! ఒక్కరు కూడా?"

"ఒక్కరుకూడా!!!"

"ఒక్కరూపాయి కూడా??"

"ఒక్క రూపాయికూడా!!!!"






బిజీ

గ్లామర్ తారలు పెళ్ళిచేసుకుని ఏం చేస్తారు?

ఆ ఏం చేస్తారు? కిమీ కాట్కర్ వంటింట్లో కాలక్షేపం చేస్తుంటే, ఫర్హా గదుల్ని అలంకరించుకుంటూ జనరల్ బిహేవియర్ నేర్చుకుంటోంది.

సెక్సీ సోనం రాజీవ్‌ని పెళ్ళాడాక 'సినిమాలకో నమస్కారం' పెట్టి కూర్చుంది. తీరా ఇంట్లో కూర్చున్నాక "బోర్‌తో పిచ్చెక్కిపోతోంది బాబో" అంటూ గోలెత్తిపోతోంది.

'గృహిణిగా బిజీ అవటం అంటే— ఇది కాదేమో పద్ధతి?' అని ఈ ఫిల్మీ వైఫ్‌కి ఎలా తెలుస్తుంది?

—ఆర్డీ